క్లుప్తంగా

చేరిక



నర్సంపేట : టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి పానగంటి స్వామి తన పదవికి రాజీనామా చేసి బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో టీయూడబ్ల్యూజే–143 యూనియన్‌లో రాష్ట్ర నాయకుడు బీఆర్ లెనిన్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ.. పాత్రికేయుల సమస్యలు టీయూడబ్ల్యూజే–143తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెండు రవీందర్, గుల్లపెల్లి ఉమేందర్, టెంజ్ జిల్లా అధ్యక్షుడు గొడిశాల సదానందం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

నియామకం

పర్వతగిరి : బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపెల్లి ప్రమీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ నియమించారు. ఈ మేరకు బుధవారం ప్రమీలకు ఎమ్మెల్యే నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి



కేక్ కట్ చేస్తున్న సంఘం నాయకులు

నర్సంపేట : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టీఆర్‌వీఎస్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అడ్డ రాజు, నూకల కృష్ణమూర్తి, ఆబోతు రాజుయాదవ్, ఎం.లక్ష్మీనారాయణ, జనగాం లక్ష్మయ్య, చింత కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పర్వతగిరి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా రాములు, ఉగే రమేష్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్ రమేష్‌బాబులు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు.

శ్రీగురుకుల విద్యాలయంలో స్వర్ణోత్సవాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరం శ్రీగురుకుల విద్యాలయం ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 7, 8వ తేదీల్లో స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మోతి సమ్మిరెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రత్యేక అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు హాజరు కావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ట్రైసైకిళ్ల అందజేత



దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ ఎన్నారై సెల్ బాధ్యుడు శానబోయిన రాజుకుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన తల్లి శానబోయిన పుష్పలీల ముగ్గురు దివ్యాంగులకు బుధవారం ట్రైసైకిళ్లను అందజేశారు. మొదట కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీచేశారు. మోడెం విద్యాసాగర్, పొగాకు బాలక్రిష్ణ, రామకృష్ణ, సుధాకర్, అంబీరు రమేష్, కొల్లూరి మోహన్‌రావు, జంగిలి రవి, సింగతి కార్తిక్ కందిపల్లి శంకర్, అనిల్, రాజుకుమార్, ప్రమోద్, రాకేష్, శివ, జైపాల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికకు డిపాజిట్ చెక్కు..

నర్సంపేట : పట్టణంలోని 23వ వార్డుకు చెందిన ఆటో డ్రైవర్ వారంకి వాసు, అతని భార్య కవిత ఇద్దరు రెండు మాసాల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో వారి పిల్లలు అనాథలయ్యారు. ఈ మేరకు రాష్ట్ర టీఏడీయూ బోర్డు అడ్వైజర్ మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కల్లెపల్లి సురేష్ కార్య నిర్వహణలో బుధవారం దాతల సహకారంతో సేకరించిన రూ.50వేల శాశ్వత డిపాజిట్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా మృతుడి కూతురుకు అందజేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

● డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్

దుగ్గొండి / చెన్నారావుపేట: పేదలకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారి కిరణ్‌కు పలు సూచనలు ఇచ్చారు. ఆస్పత్రి నిర్వహణలో అన్ని రకాల బాధ్యతలను నిర్వర్తించాలని, ప్రతిరోజు విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రహమాన్, సబిత, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అలాగే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, డాక్టర్ సుమన్, సిబ్బంది ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

నెక్కొండ : నెక్కొండ పీహెచ్‌సీ నూతన వైద్యాధికారిగా రహెలా తన్వీర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల ప్రజలకు సంబంధించిన ఆరోగ్య పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.



చెన్నారావుపేట: పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్

ఇక్కడ ఇద్దరు వైద్యాధికారులు అవసరం ఉండగా ఒకరిని మాత్రమే నియమించడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరో రెగ్యులర్ వైద్యాధికారి నియమించాలని వారు కోరుతున్నారు. అలాగే అలంకానిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్‌కు రిపోర్ట్ చేసి సెకండ్ వైద్యాధికారిగా అర్చన బాధ్యతలు చేపట్టారు. గతంలో హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడి పీహెచ్‌సీలో కాంట్రాక్ట్ వైద్యాధికారిగా పని చేసిన అర్చన ఇక్కడ పోస్టు ఖాళీ కావడంతో బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన వారిని పలువురు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: అర్చన, అలంఖానిపేట



నెక్కొండ: బాధ్యతలు స్వీకరిస్తున్న రహెలా తన్వీర్

బాలల రక్షణ అందరి బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

నెక్కొండ : బాలల రక్షణ అందరి బాధ్యత అని చైల్డ్ లైన్ మండల కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. మండలంలోని బొల్లికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో చిన్నారుల రక్షణను చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ బానోత్ శ్రీధర్‌నాయక్, హెచ్‌ఎం బాలకుమార్, ఉపాధ్యాయులు సురేందర్, రాజు, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, పద్మ, గ్రేసమ్మ, ఆశ వర్కర్లు సోనా, లలిత, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కళాశాలకు ప్రత్యేక బస్సు

నర్సంపేట : నర్సంపేట బస్టాండ్ నుంచి సర్వాపురం పాకాల రోడ్డులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వరకు విద్యార్థుల అభ్యర్థన మేరకు ప్రత్యేక బస్సును బుధవారం ప్రారంభించారు. ఈ బస్సును న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సాయికుమార్, ప్రిన్సిపాల్ సువర్ణలు జెండా ఊపి ప్రారంభించారు. బస్సు ఉదయం 9 గంటలకు బస్టాండ్ నుంచి, సాయంత్రం 4 గంటలకు కళాశాల నుంచి బయలుదేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్ నారాయణ, సీఆర్సీ సముద్రాల రవీందర్, డీఐ తోటకూరి వెంకటేశ్వర్లు, ఎస్‌టీఐ మహిపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ యాదవ్, కార్యదర్శి షేక్ రహీమొద్దీన్, లోక్ అదాలత్ సభ్యులు మోటూరి రవి, సిలువేరు కిరణ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న జడ్జి, ప్రిన్సిపాల్

పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లికి బోనాలు

పర్వతగిరి : మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలను ముదిరాజ్‌లు, బెస్త కులస్తులు మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మహిళలు బోనాలతో చౌరస్తా మీదుగా పెద్దమ్మతల్లి దేవాలయానికి చేరుకుని పెద్దమ్మతల్లి, గంగమ్మతల్లికి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో మహిళలు, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు నీరటి వెంకన్న, కొండా వెంకన్న, అంబటి కుమార్, నూనె మల్లేషం, మొగిలి యాకయ్య, మాంకాలి రామస్వామి, నీరటి పాపయ్య, కొప్పు ప్రేమ్‌నాథ్, ఉపసర్పంచ్ జనార్దన్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన

పరకాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందని పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత అన్నారు. బుధవారం పరకాల జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళా(ఎఫ్‌ఎల్‌ఎన్) నిర్వహించారు. నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఖమాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీతో పాటు పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి హాజరై కృత్యమేళాలో ప్రదర్శించిన పరికరాలను పరిశీలించారు. 10 ఉత్తమ కృత్యాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వర్ణలత మాట్లాడుతూ కృత్యమేళాల వల్ల పిల్లలకు కఠినమైన విషయాలు, సులభంగా అర్థమవుతాయన్నారు. ఈ మేళా విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయురాలు మాధవిని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మడికొండ సంపత్‌కుమార్, అడప రాము తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘ భవనం మంజూరు చేయాలి



వినతిపత్రం అందిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

వర్ధన్నపేట : కార్మిక సంఘ భవనం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం భవన నిర్మాణ కార్మికులు ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కార్మిక సంఘం అధ్యక్షుడు భూమా రమేష్, ప్రధాన కార్యదర్శి నీరటి సమ్మయ్య మాట్లాడుతూ.. వర్ధన్నపేట పట్టణంలో 30 సంవత్సరాలుగా కార్మిక సంఘానికి భవనం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని భవనం కోసం నిధులు మంజూరు చేసి నిర్మాణం వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. తమ వినతిని మన్నించి స్పందించిన ఎమ్మెల్యే రూ. 5 లక్షలు వెంటనే విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, పూజారి రఘు, కోదాటి దేవేందర్ రావు, నారెల్లి రాములు, సింగారపు సుమన్, కొండేటి వెంకటేశ్వర్లు, రామశేషయ్య, తాళ్లూరి నారాయణ, మర్రిపుడగల పుల్లయ్య, ఐత కొమురయ్య, కొండేటి లక్ష్మయ్య, మల్లెపాక యాకూబు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఖానాపురం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన విద్యార్థి రుత్విక్ టార్గెట్ బాల్ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ఆడి ఉత్తమ ప్రతిభ కనబర్చి రెండో స్థానం సాధించడంతో బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో స్థిరపడాలంటే ఆది నుంచే లక్ష్యాన్ని ఎంచుకోని ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృథా చేసుకుంటే జీవితాంతం బాధపడాల్సి వస్తదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాషబోయిన ఐలయ్య, హెచ్‌ఎం దూలం రాజేందర్, నాయుడు, పీఈటీ రాందాస్, ఉపాధ్యాయులు విజయ, రవికుమార్, సరిత, సీతారాములు, కుమార్, రఫీ, మల్లయ్య, రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



రుత్విక్‌ను అభినందిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

డ్రమ్‌సీడర్ సాగుతో అధిక దిగుబడి

ఖానాపురం : యాసంగి సీజన్‌లో రైతులు డ్రమ్‌సీడర్‌తో సాగు చేసుకుంటే అధిక దిగుబడి పొందవచ్చని ఏఓ బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూలీల కొరత, పంట గడుపు అంశాలను దృష్టిలో పెట్టుకోని 120నుంచి 125 రోజుల పంట కాలపు విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. డ్రమ్‌సీడర్‌తో పాటు వెదజల్లే పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పద్ధతుల ద్వారా ఎకరాకు విత్తన ఖర్చు 10 నుంచి 12 కిలోలు మాత్రమే పడుతుందన్నారు. వారం నుంచి 10 రోజుల పంటకాల సమయం సైతం ఆదా అవుతుందని, చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని తెలిపారు. రైతులు ఆధునాతన వ్యవసాయ పద్ధతుల సాగుపై దృష్టిపెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఖానాపురం : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్ కేజీబీవీని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలతో పాటు మధ్యాహ్న భోజనం, పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన భోజనం అందించకపోతే విద్యార్థులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ మేనక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న సుభాష్

హమాలీల కూలి పెంపు

నర్సంపేట : నర్సంపేట ఫుడ్ గ్రేయిన్ డీలర్స్ అపరాల అసోసియేషన్ యాజమాన్యంతో చర్చించి గత రేట్లపై హమాలీలకు 10శాతం కూలి పెంచడం జరిగింది. ఈ మేరకు బుధవారం బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నూతన ఒప్పందం రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాపార ప్రతినిధుల అధ్యక్షుడు వంగేటి గోవర్ధన్, దొడ్డ వేణు, నాగేశ్వరరావు, ఉపేందర్, రాజేష్, సత్యం, గుండెబోయిన కొమురయ్య, ఈసంతగిరి రవి, గుంపెల్లి మునీశ్వర్ పాల్గొన్నారు.

అర్హులకు హక్కుపత్రాలు



మాట్లాడుతున్న బానోత్ సారంగపాణి

నల్లబెల్లి : అర్హులైన పోడు రైతులందరికి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే హక్కు పత్రాలు అందించనున్నట్లు మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సారంగపాణి పాల్గొని మాట్లాడారు. పోడు రైతులకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు బీఆర్‌ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి కోటిలింగాచారి, పాలెపు రాజేశ్వర్ రావు, పిండి కుమారస్వామి, దాసి రాజు, బాదవత్ రవి, లెంకాల సాయిలు పాల్గొన్నారు.

నగేష్‌పై చర్య తీసుకోవాలి

నర్సంపేట : పాత్రికేయుడిపై దాడికి పాల్పడిన దారంగుల నగేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు నర్సంపేట ఏసీపీ సంపత్‌రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అలాగే నరేందర్‌పై పెట్టిన కేసును వెంటనే తొలగించాలని జర్నలిస్టులు గొడిశాల సదానందం, రడం శ్రీనివాస్, కారుపోతుల విజయ్, కాసర్ల నరసింహారెడ్డి, మేరుగు మోహన్, కుండె సురేష్‌లు కోరారు. అక్రమంగా దామెర చెరువు నుంచి మట్టి తరలిస్తున్నారనే సమాచారంతో వార్త సేకరణకు వెళ్లిన నరేందర్‌పై దాడికి పాల్పడినట్లు తెలిపారు. కెమెరా, సెల్‌ఫోన్ లాక్కొని నిరాధారమైన ఆరోపణలు చేసిన నగేష్‌ను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

పాత్రికేయుడిపై దాడి సరికాదు

నర్సంపేటలో పాత్రికేయుడిపై మాజీ కౌన్సిలర్ దాడి చేయడం సరికాదని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మట్టి తరలింపును ప్రశ్నించిన పాత్రికేయుడిని భయభ్రాంతులకు గురిచేసి దాడులకు పాల్పడడం బాధాకరమన్నారు. మట్టి దందా జరుగుతున్న తహసీల్దార్ పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న పాత్రికేయులు

పోలీస్ కళాబృందం ప్రదర్శన

నడికూడ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అవరణలో వరంగల్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు బుధవారం సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాలు, డయల్–100, గుట్కా, గంజాయి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు అనే అంశాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల సీఐ కిషన్ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తుందన్నారు. యువకులు డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర సమయాలలో సహాయం కోసం డయల్–100 ,సైబర్ క్రైమ్ నంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్

నర్సంపేట రూరల్ : విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలు చేస్తేనే ఉన్నతంగా ఎదుగుతారని సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకోని కృషి చేయాలన్నారు. మన ఆలోచనలు ఉన్నతంగా ఉన్నప్పుడే ఉన్నతంగా ఎదుగుతామన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, యుగేందర్, పెండ్యాల సురేందర్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం ఎంఎస్పీతోనే సాధ్యం

నర్సంపేట : సామాజిక న్యాయం మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ) తోనే సాధ్యమని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ వేడుకలను బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ జెండాను ప్రణయ్‌దీప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, కొండపల్లి లావణ్య, బాబురాజుయాదవ్, గుంపుల మాలతిలత, మమత, సమత, చిలుపాక యశోద, ఆరోగ్యమ్మ, రజిత, లావణ్య, సమ్మక్క, సుగుణ, చిన్నమమత, సారమ్మ, కత్తి రాములు, రత్నం పాల్గొన్నారు.

ఎంఎస్పీ ఆవిర్భావ వేడుకలు

వర్ధన్నపేట : బలహీన వర్గాల కోసమే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ) ఆవిర్భవించిందని ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ బిర్రు మహేందర్ అన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వర్ధన్నపేట అంబేడ్కర్ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాసాని గోపాల్, గోలి సుధాకర్, బిర్రు గోపాల్, సీనపెల్లి రాజు, కుమార్, యాదగిరి, దూడయ్య, యాకయ్య, ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: జెండాను ఆవిష్కరిస్తున్న మహేందర్



రాయపర్తిలో..



నర్సంపేట: ఎంఎస్పీ జెండాను ఆవిష్కరిస్తున్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్ తదితరులు

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలో ఎంఎస్పీ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ వశపాక కుమార్‌మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్‌మాదిగ, నాయకులు మచ్చ కుమార్, పీరని ప్రవీణ్‌కుమార్, భరత్, లాలయ్య, చిర్ర ఎల్లయ్య, రామ్‌ప్రభాకర్, ఐత కొంరయ్య, వరుణ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



నల్లబెల్లి : మండల కేంద్రంలోని వెజిటబుల్స్ ఫ్రూట్ గ్రోయర్స్ రైతు పరస్పర సహాయ సహకార సంఘం, క్రిబ్కో కంపెనీ సంయుక్తంగా స్థానిక పశు వైద్యశాలలో ఉచిత పశువైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ నానబోయిన రాజారాం ప్రారంభించి మాట్లాడారు. పశువులను వైద్యాధికారి శ్రీనాథ్ పరీక్షించి వైద్యం అందించారు. అవసరమైన పశువుల యజమానులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జన్ను జయరావు, కంపెనీ ఉమ్మడి జిల్లా మేనేజర్ నరేష్, నాగెల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు లింగారెడ్డి, నాయకులు గొనేల నరహరి, ఉడుత వీరన్న, గుండాల చంద్రమౌళి, గుండాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.